

2 లో..

రామ్మూర్తి యాదవ్ విగ్రహావిష్కరణ

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 24 అక్టోబర్ 2025 పేజీలు : 14

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను
# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ధాన్యాన్ని తరలించేందుకు లారీలను సిద్ధంగా ఉంచుకోవాలి
- నాణ్యత ప్రమాణాలతో సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లర్లకు పంపించాలి
- వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ అక్టోబర్ 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యాన్ని తరలించేందుకు లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గురువారం ఆమె నార్కెట్ పల్లి మండలం, చౌడంపల్లి, నెమ్మాని శివారులలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఐ కె పి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ రెండు కేంద్రాలలో ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, అమ్మిన ధాన్యం, లారీలు, సామాగ్రి, సౌకర్యాల వివరాలను నిర్వాహకుల ద్వారా అడిగి తెలు సుకున్నారు. ఇప్పటివరకు ఎంత దాన్యం వచ్చిం దని కనుక్కోగా వర్షం కారణంగా ...మిగతా 2లో

# అధునాతన సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



2 లో..

## విద్యార్థులు కష్టపడి చదివితేనే
# బంగారు భవిష్యత్

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**మునగాల అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):**

మునగాల మండలం మాధవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్నందలాల్ పవర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 7 వ తరగతి విద్యార్థులతో తెలుగు పాఠాలు చదివించగా, వారు సరిగ్గా చదవకపోవటంతో పాటు, హెూమ్ వర్క్, నోట్ బుక్స్ సరిగ్గా లేకపోవటంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎం ఈ ఓ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఫలితాలు, ఉపా ధ్యాయుల పనితీరుపై నివేదిక ...మిగతా 2లో



# శుక్రవారం వరలక్ష్మి కాటన్ మిల్ ప్రారంభోత్సవం

## - హాజరు కానున్న నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

నార్కట్ పల్లి, అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో వరలక్ష్మి కాటన్ మిల్లు ( సిసిఐ): పత్తి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం 11 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం ఉన్నందున నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జేరుపోతుల భరత్ గౌడ్ కోరారు.

## రామ్మూర్తి యాదవ్ విగ్రహావిష్కరణ

**హాలియా,అక్టోబర్23(ప్రజా జ్యోతి)**

మాజీ ఎమ్మెల్యే గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ విగ్రహావిష్కరణ ఈనెల 26న త్రిపురారం మండల పరిధిలోని పెద్ద దేవులపల్లి గ్రామంలో ఆవిష్కరణ చేపడుతున్నట్లు ఆయన కుమారులు గుండెబోయిన కోటేష్ యాదవ్ నరేష్ యాదవ్ లు గురువారం హాలియా పట్టణంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి రామ్మూర్తి యాదవ్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. పెద్దవూర అనుముల నిడమనూర్ త్రిపురారం మండలాల పరిధిలోని టెయిలాండ్ భూములకు సాగునీరు అందించేందుకు వరద కాలువను తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.ఈనెల 26న మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులంతా పార్టీలకు అతీతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని చరవాణి ద్వారా డి ఈ ఓ అశోక్ ని ఆదేశించారు. విద్యార్థులకు మాతృ భాషైనా తెలుగులో రాయటం, చదవటంలో సామర్థ్యాలు పెంపోదించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని



వారికి సూచించారు.విద్యార్థులు ప్రతి రోజు తెలుగు, ఇంగ్లీష్ ఒక పేజీ రాయాలని, రెండు పేజీలు చదవాలని మరలా రెండు నెలల తర్వాత ఈ పాఠశాలకు వస్తానని, అప్పటిలోగా ప్రతి ఒక్కరు తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్ట్ లలో పట్టు సాధించాలని అన్నారు.ఒకటవ తరగతి విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్, అంకెలు చదివించారు. పేరు, తల్లిదండ్రుల పేరు,ఊరు, మండలం పేర్లు అడిగి తెలుసుకొని పిల్లలు చాలా హుషారుగా ఉన్నారని కితాబునిచ్చారు.ప్రతి రోజు ఇంటి వద్ద రెండు గంటలు పాటు చదువుకోవాలని పిల్లలకు తెలియజేశారు. అంగన్వాడీ పిల్లలతో మాట్లాడుతూ పరిశీలనచేయగా పిల్లలు మంచిగా పాటలు పాడటంతో సంతోషం వ్యక్తం చేశారు. భాలింతలు, గర్భిణీ లు,హై రిస్క్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ,ఉపాధ్యాయులు మురళి కృష్ణ, మణెమ్మ, అంగన్వాడీ టీచర్లు అనిత, సదాలక్ష్మి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ధాన్యాన్ని తరలించేందుకు లారీలను సిద్ధంగా ఉంచుకోవాలి**

**నాణ్యత ప్రమాణాలతో సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లర్లకు పంపించాలి**

**వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

(మొదటి పేజీ తరువాయి)



ప్రతిరోజు మిల్లులకు ధాన్యం పంపలేకపోతున్నామని నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని, వర్షం తగ్గినప్పుడు సరైన తేమ శాతంతో ఉన్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు పంపించేందుకు లారీ కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకోవాలని, నాణ్యత ప్రమాణాలతో సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే పంపించాలని, అదేవిధంగా మరుసటి రోజు, రాబోయే వారం రోజుల్లో మిల్లులకు పంపే ధాన్యాన్ని అంచనా వేసి లారీలను ఏర్పాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల డి ఎం గోపికృష్ణ, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# అధునాతన సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం

**కేటాయించిన స్థలంలో సరిహద్దులు నిర్ధారించి ప్రతిపాదనలు పంపండి**

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**జప్తి వీరప్ప గూడెం వద్ద స్థల పరిశీలన**

మిర్యాలగూడ, అక్టోబర్ 23,( ప్రజాజ్యోతి ): అధునాతన సౌకర్యాలతో త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని జప్తి వీరప్పగూడెం లో ప్రతిపాదిత స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలోని సర్వే నెంబర్ 214 లో ఉన్న ప్రభుత్వ భూమి లో మొత్తం 25 ఎకరాల స్థలంలో పాఠశాల భవనాల నిర్మాణం చేపట్టేందుకుగాను, సరిహద్దులు నిర్ధారించి మ్యాప్ తో సహా ప్రతి పాదనలు పంపించాలని రెవెన్యూ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ యుంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణంలో భాగంగా తరగతి గదులు, హాస్టల్, డార్మెటరీ, లైబ్రరీ, ల్యాబ్ లు,ఆట స్థలం, ఆడిటోరిమ్ వంటి అధునాతన సౌకర్యాలతో కార్పొరేట్ పాఠశాలను తలదన్నే రీతిలో ప్రభుత్వం నిర్మిస్తున్న విషయంతెలిసిందేనన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్, మిర్యాలగూడతహసిల్దార్ సురేష్,తదితరులు ఉన్నారు.



# నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

**నడిగూడెం, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి:**



నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.గురువారం పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాల,ఇరిగేషన్ శాఖా మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ సహకారంతో 150 కంపెనీల తో ఈ నెల 25న హుజూర్ నగర్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 5000 ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాల అభివృద్ధితో పాటు ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి తోడ్పాటు అందించాలని దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.మెగా జాబ్ మేళా పై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు.జాబ్ మేళా సందర్భంగా నిరుద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాలంటీర్లు వ్యవహరించాలని కోరారు.

# వేములకొండ గ్రామంలో స్కూల్ పిల్లలకు పెన్నులు పెన్సిళ్లు అందజేత

**వలిగొండ అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు కెసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి గురువారం స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు,పెన్సిల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల వెంకటేశం మండల పరిషత్తు కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్ నాయకులు బత్తుల శంకరయ్య,ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# గాదరి కిషోర్ ను తుంగతుర్తిలో తిరగనివ్వం

## కిషోర్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎస్సీ సెల్ మండల కమిటీ

**తుంగతుర్తి, అక్టోబర్ 23,(ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పై తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తుంగతుర్తి మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్ మాట్లాడుతూ... తెలంగాణ భవన్లో గాదరి కిషోర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ చామల, మంత్రులపై చేసిన వ్యాఖ్యలు సరికాని మండిపడ్డారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి అవినీతికి పాల్పడ్డ బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టారని ఎద్దేవ చేశారు. తమ పార్టీపై నాయకులపై అవాకులు చేవాకులు పేలితే గాదరి కిషోర్ ను తుంగతుర్తిలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల నాయకులు రమేష్, నాగయ్య, సుమన్, నవీన్, వెంకన్న, సైదులు, అశోక్ పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

## జిల్లా ఉపాధ్యక్షులు వేములకొండ పుల్లయ్య

**నాగార్జునసాగర్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)**



ఈనెల 25న చిట్యాల మండల కేంద్రంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా నాలుగవ మహాసభను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు వేములకొండ పుల్లయ్య కోరారు.నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో గురువారం స్థానిక తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాయకుల తో కలసి మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కళ్ళు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో 14 మహాసభలు జరుపుకున్నామని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత మహాసభ నిర్వహించడం ఇది నాలుగోసారి అన్నారు. వేలంపాట రద్దుచేసి సొసైటీల ఏర్పాటు, మహి ఫూజ్ విధానం రద్దు,వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఎక్స్గ్రేషియా లాంటి డిమాండ్లను కలుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేసి సాధించుకు న్నామన్నారు.బహుళ జాతి కంపెనీల మద్యం మరియు శీతల పానీయాలు ఉత్పత్తుల దాటికి తట్టుకోలేక కల్లు అమ్మకాలు పడిపోయాయని ఫలితంగా కల్లుగీత వృత్తిలో ఉపాధి లేక బతుకుతెరువు కోసం కల్లు గీత కార్మికులు పట్టణాల వలస బాట పడుతున్నార న్నారు.ఈ వృత్తిలో ప్రమాదాలు జరిగి వికలాంగులుగా,విగత జీవులుగా గీత కార్మికులు మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్తతరం ఈ వృత్తిపై ఆసక్తి కనపరచడం లేదని ప్రభుత్వము ఆసరా పెన్షన్లు ఎక్స్గ్రేషియాతో సరిపెట్టుకోకుండా వృత్తిలో ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.చెట్లు పెంపకానికి భూమి,కల్లు మార్కెట్కు సౌకర్యం,వృత్తిని ఆధునికరించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్రా వ్యాప్తంగా జిల్లాల వారీగా ఉన్న గౌడ,గీత కార్మికులందరినీ రాజకీయ పార్టీలకు అతీతంగా సమీకరించి తమ డిమాండ్లు సాధించుకోవడానికి కల్లు గీత కార్మిక సంఘం దృష్టి సారించిందన్నారు. దానిలో భాగంగానే ఈ నెల 25న చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే నల్గొండ జిల్లా నాలుగవ మహాసభను జయప్రదం చేయాలని కోరారు.రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ కు ప్రభుత్వం 5000 కోట్ల బడ్జెట్ను కేటాయించాలని,ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని ఇవ్వాలని,కల్లులోని పోషకాలను,ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలని,తాటి,ఈత,ఖర్జూర హైబ్రిడ్ మొక్కలను ప్రభుత్వమే ఉచితంగా అందజేయాలని,అర్హులైన వారందరికీ సభ్యత్వము గుర్తింపు కార్డులు కొత్త జిల్లా పేర్లతో ఇవ్వాలని,వృత్తిలో ప్రమాదాల గురై చనిపోయిన వారి కుటుంబాలకు శాశ్వత వికలాంగులకు 10 లక్షల రూపాయలు తాత్కాలిక వికలాంగులకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్గ్రేషియా ఇవ్వాలని,మెడికల్ బోర్డు విధానాన్ని రద్దు చేయాలని,బెల్ట్ షాపులను తొలగించాలని,గీతన్న బంధు ప్రకటించి కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున ఇవ్వాలని,గీత కార్మికులకు వాహనాలు ఉచితంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ కల్లు గీత కార్మిక సంఘం నాయకులు తుర్కపల్లి సాయిబాబా గౌడ్,అంతటి నిరంజన్ గౌడ్,శంకర కృష్ణ గౌడ్,నడుంపల్లి రాములు గౌడ్,దేవరకొండ లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

## కరపత్రాలు పంచుతున్న కాంగ్రెస్ నాయకులు

**కోదాడ టౌన్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):**

ది 25.20.25 శనివారం హుజూర్ నగర్ పట్టణంలో మంత్రివర్యులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారధ్యంలో 200పైగా ప్రైవేట్ కంపెనీలు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాయి. ఇట్టి జాబ్ మేళా లో నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుసుకొనుటకు మెగా జాబ్ మేళా కరపత్రాలు పంచటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాకనాటి రాఘవరెడ్డి, నిరుద్యోగ యువకులు తుమ్మ బద్రీనాథ్, షేక్ మీరా, బి వినయ్ , షేక్ అమీర్, రాగం వెంకటేష్, సురభి నరేష్ పాల్గొన్నారు



# నిరుద్యోగ నిర్మూలనకై దృఢ సంకల్పం తో ప్రభుత్వం

## మంత్రి ఉత్తమ్ చొరవతో 25న, హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళా

## క్యాంపు కార్యాలయం నుండి ఉచిత బస్సులు ఏర్పాటు

## ఉద్యోగార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, అక్టోబర్ 23,( ప్రజా జ్యోతి ):**

నిరుద్యోగ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని, మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో ఈ నెల 25న హుజూర్నగర్ పట్టణంలో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా ను నియోజకవర్గం లోని ఉద్యోగార్థులు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 1,2 నిర్వహించి 70 వేల ఉద్యోగాలు కల్పించిందన్నారు. ప్రైవేటు రంగాల్లో కూడా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దేశంలో ఎక్కడ లేని విధంగా సుమారు 250 కంపెనీల సహకారంతో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. హుజూర్నగర్ పట్టణంలోని ఫెర్లు ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో సకల సౌకర్యాలు కల్పించి మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ డీట్ ( డిజిటల్ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ), సింగరేణి కాలరీస్ వారి సహకారంతో ఏర్పాటు చేసే జాబ్ మేళా కార్యక్రమానికి అర్హత ఉన్న నిరుద్యోగులు అందరు హాజరు కావాలన్నారు. హాజరయ్యే అభ్యర్థులు ఐదు సెట్ల రేజ్యూమ్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని అభ్యర్థుల కోసం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ఉచితంగా బస్ సర్వీస్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ






**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 23, ( ప్రజా జ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామంలో వాటర్ షెడ్ పథకంలో భాగంగా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. టార్పాలిన్లు పవర్ స్ప్రేర్స్ పవర్ విడర్స్ తదితర పనిముట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఆర్డిఓ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ సురేష్, స్థానిక ఎంపీడీవో ప్రమోద్ కుమార్, వాటర్షెడ్ ప్రాజెక్ట్ అధికారి ఇనాయత్ అలీ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మమత, మాజీ సర్పంచ్ దోనూరు శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు గణం అంజయ్య, వాటర్ షెడ్ , ఉపాధి హామీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నర్సరీలో పెరుగుతున్న మొక్కలను పరిశీలించారు.

# తల్లిదండ్రుల మృతి.. అనాథలుగా మారిన పిల్లలు

నాలుగు సంవత్సరాల క్రితం తల్లి, నేడు తండ్రి మరణంతో వారి కుటుంబంలో తీవ్ర విచారాన్ని నింపింది. అమ్మానాన్నలిద్దరు కన్నుమూయడంతో ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు. ఈ విషాదకర సంఘటన మండల పరిధిలోని వెంపటి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక గ్రామస్తుల కథనం ప్రకారం.. వెంపటి గ్రామానికి చెందిన బొజ్జ మహేష్ (30), భార్య లావణ్య(24), వారి పిల్లలు వరుణ్ (14), వర్షిత(6) ఉన్నారు. స్థానిక గ్రామంలో ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అలా సాఫీగా వారి జీవనం కొనసాగుతున్న తరుణంలో మహేష్ భార్య లావణ్య అనారోగ్యంతో బాధపడుతూ నాలుగు సంవత్సరాల క్రితం ఆమె మృతిచెందింది. మహేష్ కూడా అనారోగ్యంతో బాధపడుతూ.. భార్య మృతి చెందిన బాధతో మృతి చెందాడు. దీంతో వారి ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. దాతలు, ప్రభుత్వం, చిన్నారులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు



# నన్ను గెలిపిస్తే న్యాయవాదుల అభ్యున్నతి కోసం పోరాడతా

## - బార్ కౌన్సిల్ అభ్యర్థి రాపోలు భాస్కర్


**మిర్యాలగూడ, అక్టోబర్ 23,( ప్రజాజ్యోతి ):**

రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో తనను గెలిపిస్తే న్యాయవాదుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని బార్ కౌన్సిల్ అభ్యర్థి, హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ అన్నారు. ప్రచార పర్వంలో భాగంగా గురువారం మిర్యాలగూడ కోర్టుల సముదాయంలో న్యాయవాదులను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేతి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ సుండి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ అలుగుబెల్లి భూపతి రెడ్డి, అడ్వకేట్లు గుర్రం రామకృష్ణారెడ్డి, కొంక వెంకన్న,రఘురామారావు, కల్యాణ్ బాబు,ఎన్ కృష్ణయ్య ,గోదాల వెంకట రెడ్డి, ఇస్రం కరుణాకర్, రాయారపు భాస్కర్, కందిబండ శ్రీనివాస్, జిల్లపల్లి శ్రీనివాస్, ధూపాటి మట్టయ్య, హతిరామ్,బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్, జూనియర్ అడ్వకేట్స్, పాల్గొన్నారు.



# నల్లబండగూడెం లో నాగులచవితి మహోత్సవం కోసం ముస్తాబైన ఆలయం

**కోదాడ టౌన్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):**



మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం రామాపురం క్రాస్ రోడ్డు లో నాగుల చవితి మహోత్సవాలకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి(పుట్ట) దేవాలయాన్ని నిర్వాహకులు ముస్తాబు చేశారు . ఈనెల 25 ,26వ తేదీ శని, ఆదివారా లలో నాగుల చవితి మహోత్సవాలు నిర్వహిస్తున్నారు . శనివారం ఉదయం స్వామివారికి అభిషేకాలు, ముళ్లపాడు శ్రీ సీతారామాంజనేయ భక్తబృందం వారిచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. అదేవిధంగా ఆదివారం నాగ పంచమి పురస్కరించుకొని ఉదయం స్వామివారికి అభిషేకాలు, హెూమాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. మాలధారణ స్వాములకు ప్రత్యేకంగా సద్ది ఏర్పాటు చేశారు. నాగుల చవితి పండుగ సందర్భంగా చుట్టుపక్కల గ్రామవాసులు పెద్ద ఎత్తున పాల్గొంటారు. భక్తులు పాల్గొని తమ మొక్కులను చెల్లించుకోవాలని నిర్వాహకులు కోరారు.



# తిరుపతన్న మృతి పార్టీకి తీరని నష్టం

**మారోజు వీరన్న అడుగుజాడల్లో నడిచిన నాయకుడు**



**తుంగతుర్తి, అక్టోబర్ 23,(ప్రజా జ్యోతి):**

సిపియుఎస్ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి అనుబంధ సంస్థ బహు రూపల కళామండలి మాజీ రాష్ట్ర నాయకులు బుక్కరాజు తిరుపతి అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న అన్నారు. గురువారం ఆయన పార్థివదేహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధైద వెంకన్న మాట్లాడుతూ.. కామ్రేడ్ తిరుపతన్న సిపిఐ ఎంఎల్ జనశక్తి పార్టీలో పనిచేస్తున్న క్రమంలో కామ్రేడ్ మారోజు వీరన్న కులవర్గ పోరాట సిద్ధాంతాన్ని వెలుగులో తీసుకువచ్చినప్పుడు వీరన్న తో కలిసి తిరుమలగిరి ప్రాంతంలో పార్టీని బలోపేతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. అనంతరం తిరుపతన్న అంతిమయాత్రలో పాల్గొని జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న తోపాటు సూర్యాపేట జిల్లా కార్యదర్శి బయ్య వెంకన్న, రాష్ట్ర నాయకులు మట్టపల్లి లింగన్న, బయ్య లింగమల్లు, ఆ పార్టీ మాజీ నాయకులు, తిరుపతన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి ..మీసాల ఉపేందర్

**పాలక వీడు, అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 25.10.2025 న హుజూర్ నగర్ పట్టణం పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న భారీ ఉద్యోగమేళాకు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఎంపిటీసిలఫోరం మాజీ జిల్లా కార్యదర్శి మీసాల ఉపేందర్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ మేళా తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్ఛేంజ్ సహకారంతో సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ , తెలంగాణ ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సుమారు 250 వివిధ రంగాల ప్రయివేటు రంగ కంపెనీలు10వ తరగతి పైగా చదివిన అభ్యర్థులకు వివిధ రంగాల్లో ప్రైవేట్ సెక్టార్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు అందించనున్నాయి అని,ఈ మేళాలో రాష్ట్రంలోని ప్రముఖ ఐటీ కంపెనీలు, ఫార్మా సంస్థలు, ఇంజనీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్,మాను ్యఫాక్చరింగ్ కంపెనీలు,ఇన్స్యూరెన్స్, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగ సంస్థలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అభ్యర్థులు శనివారం ఉదయం హుజూర్నగర్ కు చేరుకుని ఇంటర్వ్యూలలో పాల్గొనాలని అభ్యర్థులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని, ఐదు రెజ్యూమ్‌లు తీసుకెళ్లాలని సూచించారు.ఒక్కో అభ్యర్థికి ఐదు వరకు కంపెనీలలో ఇంటర్వ్యూలు అటెండ్ అయ్యే అవకాశం ఇవ్వబడుతుందని ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని నిరుద్యోగులు ఆన్లైన్, స్కానర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని ఐదు సెట్ల రెజ్యుమ్, విద్యార్హత జీరాక్స్ పత్రాలతో జాబ్ మేళాలో డైరెక్ట్ గా పాల్గొనవచ్చు అని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్

**తుంగతుర్తి, అక్టోబర్ 23,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గాన్ని 10 సంవత్సరాలు అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు బూతు పదజాలంతో దూషించడం సరికాదని తమ ఊర్లలో వార్డు మెంబర్ కూడా గెలవలేనివాడు కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని నోరు అదుపులో పెట్టుకోవాలని మండిపడ్డారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాజీ మంత్రులు బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కేటీఆర్ , హరీష్ రావులపై బూతు పదజాలంతో ఇష్టానుసారం మాట్లాడేదాన్ని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మీడియా సమావేశం ద్వారా ఆయన పద్ధతిలోనే ఖండించారని గతంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి జడ్పిటిసి గా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసింది నిజం కాదా... వంకాయ గుర్తు వచ్చింది నిజం కాదా... 100 ఓట్లు వచ్చింది నిజామా కాదా అని ప్రశ్నించారు. గాదరి కిషోర్ ను విమర్శిస్తే కాంగ్రెస్ అధిష్టానం పదవులు ఇస్తుందని, సోషల్ మీడియా ద్వారా గుర్తింపు పొందుతారని భ్రమలో ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడులకు పిట్ట బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరని బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా అన్నిటికి సిద్ధంగానే ఉన్నారని దాడులకు ప్రతి దాడులు చర్యలకు ప్రతి చర్యలు కచ్చితంగా ఉంటాయని తస్మా జాగ్రత్త అని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా గాదరి కిషోర్ పై బూతు పదజాలంతో దుర్భాషలడిన వ్యక్తులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు గుడిపాటి వీరయ్య, గడ్డం సోమేష్, చింతకుంట్ల సురేష్, బొజ్జ సాయికిరణ్, బొంకురి శ్రీనివాస్, కొండగడుపుల వెంకటేష్, బొంకురి మధు, తడకమళ్ళ రవికుమార్ మల్లికార్జున్ , బొంకూరి సాయి, తడకమళ్ళ రవికుమార్ మధు, కడియం గోపి, పోతరాజు భాను, పోతరాజు మహేష్, బొంకురి ప్రసాద్, బన్ని తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యాక్టరీ పరిసరాల రైతులను ఇబ్బంది పెడుతున్న డెక్కన్ సిమెంట్ యాజమాన్యం

**పరిమిషన్ గోరంత అడవి ఆక్రమణ శాంతాడంత**

**ఫ్యాక్టరీ కాలుష్యం స్థానికులకు,**

**ముడుపులు రాజకీయ నాయకులకు**

**ఆరోపిస్తున్న పెరుమళ్ళ సతీష్**

**పాలక వీడు, అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):**

పాలకీడు మండల పరిధిలో ఉన్న డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ ఒక కేజీఎఫ్ సినిమాని నిజం చేసే విధంగా ఉన్నది రాష్ట్ర మంత్రివర్గంలో పెద్ద పెద్ద గొడవలకు మూల స్తంభంగా ఈ డెక్కన్ ఫ్యాక్టరీ ఉండటం అనేది జరుగుతుంది అని పెరుమళ్ళ సతీష్ అన్నారు. గురువారం రోజు పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ డెక్కన్ ఫ్యాక్టరీ నుండి వచ్చే పొగ ద్వారా ఈ మండలంలోని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఫ్యాక్టరీకి వచ్చిపోయే రవాణాల ద్వారా ఈ మండలంలోని ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు కానీ ఆ ఫ్యాక్టరీ నుంచి వచ్చే డబ్బులు మాత్రం ఎమ్మెల్యేలు రాష్ట్ర మంత్రులు కేంద్ర మంత్రులు ముఖ్యమంత్రులు ప్రధాన మంత్రులు ఈ డబ్బులని తింటున్నారు డెక్కన్ ఫ్యాక్టరీలో జరుగుతున్న అక్రమాలు కప్పిపుచ్చుకోవడం జరుగుతుంది. మైనింగ్ పేరుతోటి వందల ఎకరాలు మైనింగ్ చేసుకుంటూ ఏ అధికారి అడిగితే ఆ అధికారికి డబ్బులు ఆశ చూపి ఏ మంత్రి దీని గురించి ప్రశ్నిస్తే ఆ మంత్రులకు వందల కోట్ల డబ్బులు ఇస్తూ అలా డబ్బుతోటి మభ్యపెట్టుకుంటా పర్మిషన్ గోరంత తీసుకొని మైనింగ్ మాత్రం కొండంత చేస్తున్నది కాబట్టి దీన్ని మీ మండల కేంద్రంలోని అన్ని రాజకీయాల పార్టీలు తీవ్రంగా ఖండించే తీవ్రమైన ఉద్యమాన్ని ప్రారంభించబోతున్నాము. పాలకీడు మండల కేంద్రంలో ఎన్ని రేషన్ కార్డులు అయితే ఉన్నాయో ప్రతి రేషన్ కార్డుకి డెక్కన్ ఫ్యాక్టరీ యజమాన్యం 20వేల రూపాయల డబ్బులను ఇవ్వాలి. ఆ ఫ్యాక్టరీకి అనుకొని ఉన్న భూమి యజమానులను కూడా ఫ్యాక్టరీ వాళ్ళు దౌర్జన్యంగా బెదిరించి ఫారెస్ట్ వాళ్లను పోలీసు వాళ్లను వాళ్ళ కనుసన్నల్లో పెట్టుకొని అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తూనారు.వాళ్ళ భూములను లాక్కొని అనేకమంది రైతులను దక్కన్ ఫ్యాక్టరీ యజమానియం గోసదీపిస్తుంది అని అన్నారు. మండల ప్రజల బతుకులు రోడ్డును పడుతున్నాయి. లాభపడేది మాత్రం ఎక్కడో ఏసీ గదులలో కూర్చొని వేలకోట్లు వందల కోట్ల రూపాయల డబ్బులు తింటున్నారు. ఇట్టి కార్యక్రమంలో వీరబాబు నాయుడు మురళి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# వాసాలమర్రి లో మార్నింగ్ వాక్ కార్యక్రమం

తుర్కపల్లి మండలం, అక్టోబర్ 23(ప్రజా జ్యోతి)



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో మార్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓర్వలేక దుష్ప్రచారాన్ని చేస్తున్నారని అన్నారు. గ్రామంలో 141 ఇందిరమ్మ ఇండ్లకు గాను 94 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. 10 ఇండ్లకు నాలుగు లక్షల వరకు బిల్లు అకౌంట్లో పడిందని అన్నారు. గ్రామంలో ప్రాథమిక ,ఉన్నత పాఠశాలలు భవనాలు అసంతృప్తిగా ఉన్నాయని వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఇల్లు ఏ దశలో ఉంది .ఎన్ని బిల్లులు మంజూరయ్యాయి. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు .లబ్ధిదారులకు ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులను పిలిచి పరిష్కరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరత గతిన పూర్తి చేసుకోవాలని, లబ్ధిదారులను కోరారు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మొదటగా పూర్తి చేసుకున్న ఇంటి యజమానికి యాట పొట్టేలుతో సహా, పట్టు వస్త్రాలను అందజేస్తామని అన్నారు. అనంతరం వాసాలమర్రి గ్రామ పరిధిలోని పలువుల మైసమ్మ తల్లి దేవాలయం వద్ద సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు,మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతిరెడ్డి ,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ దొంకని వెంకటేష్ యాదవ్, ఓబిసి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్ ,బొత్త రాములు, ఓ బి సి మండల అధ్యక్షుడు రామగౌని వెంకటేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సొన్నాయిల రఘు,, పవన్ రాజ్ , మారగొని శ్రీరామ్మూర్తి, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, గడ్డమీది నిఖిల్ గౌడ్, సముద్రాల వెంకటేష్, ఎలగల వెంకటేశ్వర్లు, బాలు యాదవ్ ,వంగ నారాయణరెడ్డి ,గుర్రాల కనకరాజు, చాడ కరుణాకర్ రెడ్డి ,మాడోత్తు సుధాకర్ నాయక్, విద్యుత్ ఏఈ బిక్షపతి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎస్సై తక్యుద్దీన్ ,ఏటీఎం రమణ ,ఏపీఓ ఎర్ర నారాయణ, ,గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో రైతులకు మేలు

**- భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేఖ బాబురావ్**



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతులకు మేలు జరుగుతుందని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేఖ బాబురావ్ హర్షం వ్యక్తం చేశారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని రామలిగపల్లి, ఇంద్రియాల, శివారెడ్డి గూడెం, జగత్ పల్లి, పెద్దగూడెం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం రోజున భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేఖ బాబు రావ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ సామ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేణికుంట్ల లాలయ్యా యాదవ్, కుక్క దానేయ్యా, మద్ది అంజి రెడ్డి, మర్రి రాజీ రెడ్డి, సర్వి వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయం

తుర్కపల్లి ,అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి )



కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి, మాదాపురం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గతంలో మహిళా సంఘాల సభ్యులకు నాలుగు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఉండేవని ,ఈ సంవత్సరం మహిళలకు పెద్దపీట వేయాలని ఉద్దేశంతో 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ఆధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని అన్నారు .దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు నిర్వాహకులు, అధికారులు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ నాగిరెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన చైతన్య మహేందర్ రెడ్డి, తాసిల్దార్ దేశ నాయక్ ,ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, విద్యుత్ ఏఈ బిక్షపతి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎస్సై తక్యుద్దీన్, ఏటీఎం రమణ, ఏ ఈ ఓ తిరుమలరావు, నాయకులు దేవరుప్పల ఐలయ్య, భూక్య రాజారాం నాయక్, భాస్కర్ నాయక్, దొంకని వెంకటేష్ యాదవ్, రైతులు పాల్గొన్నారు

# గ్రామీణ వైద్యులు ఆర్ఎంపి పిఎం లేకుంటే మా బ్రతుకులు కాటికే:

**సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ .**

నడిగూడెం,అక్టోబర్ 23, ప్రజా జ్యోతి:

నడిగూడెం: గ్రామీణ వైద్యులు లేకుంటే మా మా బ్రతుకులు కాటికే అని వ్యవసాయ కార్మికులు ,పేద రైతులు ఉద్యోగస్తులు ,వ్యాపారస్తులు అన్నారని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఈరోజు స్థానిక సిపిఎం ఆఫీసులో విలేకరులతో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల నడిగూడెం మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం సిపిఎం ప్రజా పోరు బాటలో భాగంగా ప్రజల వద్దకి వెళ్ళినప్పుడు వారి గోడు సిపిఎం సర్వే బృందం ఎదుట ఈ సమస్య మీద వారి గోడు



ఎల్లబోసుకున్నారని. ఇటీవల కాలంలో ఆర్ఎంపి ,పిఎంపీ డాక్టర్ల మీద దాడులు జరిగాయని అప్పటినుండి వారు వైద్యం చేయటానికి భయపడుతున్నారని మేము కార్పొరేట్ ఆసుపత్రికి పోయే పరిస్థితి లేక వారి వద్దకు వెళితే వైద్యం చేయటానికి భయపడుతున్నారని ఏదైనా రోగం వచ్చి కార్పొరేట్ వైద్యశాలకు వెళ్తే టెస్టుల పేరు మీద వైద్యం పేరుమీద లక్షలకు లక్షలు గుంజుతున్నారని ఎంతోమంది భూములు అమ్ముకున్నారు ఇల్లు అమ్ముకున్నారు అయినా బ్రతికిన పాపాన పోవడం లేదని చనిపోయిన శవాన్నికి కూడా వైద్యం చేసి డబ్బు గుంజుతున్నారని డబ్బులు ఇస్తే నే శవాన్ని ఇస్తున్నారని వారి బాధలు సిపిఎం నాయకులు ముందు వెలిబుచ్చారు. గవర్నమెంట్ ఆసుపత్రికి వెళితే మందులు ఉండవని అందుబాటులో డాక్టర్లు ఉండరని మా బాధలు ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వెలిబుచ్చారు గ్రామాలలో ఉన్న గ్రామీణ వైద్యులు ఎండి డాక్టర్ల ల దగ్గర ఎంబిబిఎస్ డాక్టర్ దగ్గర ట్రైనింగ్ తీసుకొని గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం చేస్తున్నారని సత్యనారాయణ అన్నారు.

# నాగార్జునసాగర్ టు మిర్యాలగూడెం బస్సు సౌకర్యం కల్పించండి

నాగార్జునసాగర్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్ కు వివిధ డిపోల నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు,నాగార్జునసాగర్ నుండి మిర్యాలగూడెం వెళ్లే ప్రయాణికులకు నేరుగా వెళ్లే బస్సులు లేకపోవడం వల్ల హాలియా వరకు వెళ్లి అక్కడినుండి మరో బస్సులో మిర్యాలగూడెం వెళ్ళవలసి వస్తుంది, అలాకాకుండా నాగార్జునసాగర్ టు మిర్యాలగూడెం సర్వీసులు నడిపితే ప్రజలకు ఎంతగానో ఉపయోగం ఉంటుందని ప్రజలు అంటున్నారు,అలాగే నాగార్జునసాగర్ నుండి మల్లేపల్లికి ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేయడం వల్ల నాగార్జునసాగర్ నుండి హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికులకు ఎంత గానో ఉపయోగ పడుతుంది,ఆంధ్ర నుంచి వచ్చే బస్సులు ఒక్కొక్కసారి ప్రయాణికులతో పూర్తిగా నిండిపోవడంతో బస్సులు ఆపకుండా వెళ్లిపోయిన సందర్భాలు ఉన్నాయి. మల్లెపల్లి నుంచి నాగార్జునసాగర్ కు సర్వీసులు నడిపితే ప్రయాణికులకు సౌకర్యం గా ఉంటుందని ప్రయాణికులు కోరుతున్నారు.



# జోరు వానలోనూ కొనసాగిన మహా అన్న ప్రసాద వితరణ





మిర్యాలగూడ, అక్టోబర్ 23,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో జోరువాన లోను రెండవ రోజు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగింది. బి ఎల్ అర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, ద్వైద శ్యాంసుందర్ రెడ్డి, నాగు నాయక్ లు స్వామి వారి పూజలో పాల్గొని నైవేద్యం సమర్పించారు. సుమారు 2000 మందికి యధావిధిగా అన్న ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వరరావు, సామాజికవేత్త గుడిపాటి నవీన్, గురుస్వామి నాగరాజు, దేశిడి శేఖర్ రెడ్డి, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ధాన్యం ను మార్కెట్లో అమ్మి మద్దతు ధర పొందాలి

### మార్కెట్ చైర్మన్ వెంకటయ్య

చౌటుప్పల్, అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి ) :



రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధరను పొందాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. మండలంలోని దండు మల్కాపురం, అల్లాపురం, ఎనగంటి తండా, దేవలమ్మ నాగారం, మసీదుగూడెం గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందుల రైతులు ధాన్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం కుప్పలపై కవర్లు కప్పుకోవాలని, రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా నాణ్యమైన ధాన్యమును మార్కెట్ యార్డ్ కు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, దేవాలయల చైర్మన్లు చిలకూరి మల్లారెడ్డి, మల్కాజ్గిరి బాబు, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి, సభ్యులు చప్పిడి సంజీవరెడ్డి, గౌస్ ఖాన్, బోయ వెంకటేష్, పబ్బు శ్రీకాంత్, చిమ్మల వెంకట్ రెడ్డి, నవీన్ గౌడ్, సుర్వి వెంకటేష్, మర్రి రాజిరెడ్డి, కరెంటోతూ శంకర్ నాయక్, ఏపీఎం యాదయ్య, సీసీ కల్పన, ఏఈవో శ్రావ్య, నాయకులు బోయ దేవేందర్, రామస్వామి లచ్చిరెడ్డి, అర్ధ వెంకట్ రెడ్డి, అత్తాపురం భూపాల్ రెడ్డి, మునుకుంట్ల రాజు గౌడ్ జొన్నగంటి బొమ్మ మైసయ్య, కృష్ణయ్య తదితర రైతులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక మనస్థాపంతో రైతు ఆత్మహత్య

చండూరు అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లా చండూరు మండలం మెందువారిగూడెం గ్రామానికి చెందిన నంద్యాల నర్సిరెడ్డి వయస్సు 48 సంవత్సరాలు వృత్తి రీత్యా వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు.వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల కారణంగా మనస్థాపం చెంది పురుగుల మందు త్రాగి బుధవారం రాత్రి 11:30 గంటల సమయంలో మృతి చెందాడు. అతని కొడుకు నంద్యాల కిరణ్ కుమార్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు చండూరు యస్. ఐ, వెంకన్న తెలిపారు.




## బాధిత కుటుంబానికి పరామర్శ

నాగారం అక్టోబర్ 23 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని పసునూరి గ్రామానికి చెందిన చిత్తలూరి గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ గురువారం బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి గణేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు నివాళు లర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్ ఎల్సోజు నరేష్, మండల పార్టీ అధ్యక్షులు తో దుసు లింగయ్య యాదవ్, ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కమటం శ్రీనివాస్, మామిడి నాగయ్య,పొదిల నరేష్, మామిడి సోమయ్య పొదిల వెంకన్న పత్తేపురం నరేష్ సుదగాని ఉపేందర్,తోడుసు గంగరాజు,పత్తేపురం రాకేష్, కే వెంకన్న,నరాల బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రైతులకు అనేక హామీలను గుపించి అధికారంలోకి వచ్చి ఏండ్లు గడిచిన నేటికి అమలు చేయక విఫలమైందని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ ఆరోపించారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో వరంగల్ రైతు డిక్లరేషన్తో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించి, గత 22 నెలలుగా రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా పోరాడుతుందని అన్నారు. ప్రధానంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణ మాఫీని అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పి 22 నెలల పాలన పూర్తయినా, నేటికీ 60శాతం మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం విచారకరం అన్నారు. రైతు భరోసా పేరుతో ఎకరాకు ఖరీఫ్, రబీ కలుపుకుని ఏడాదికి రూ.15,000 ఇస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొని, నేటి వరకు కాలయాపన చేసి ఖరీఫ్, రబీకు కలిపి రూ. 12,000 లకు కుదిస్తున్నామని చెప్పి అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు మూడు పంటలకు ఎగనామం పెట్టి, స్థానిక సంస్థల ఎన్నికలలో రైతు వ్యతిరేకతకు భయపడి ప్రస్తుత ఖరీఫ్కు ఎకరాకు కేవలం రూ.6,000 మాత్రమే విడుదల చేయడం అన్యాయం చేస్తుందని వెంటనే ప్రభుత్వం రైతుల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, పట్టణ అధ్యక్షులు దబ్బికారు సాయిష్, మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నోముల గణేష్, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం, చెరుకు వెంకటేశం, ఏలే శ్రీనివాస్, గోల్కొండ ప్రభాకర్, గోదాసు లింగస్వామి, సీత లక్ష్మణ్, ఎర్ర లక్ష్మణ్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు

### కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ రవీందర్

చౌటుప్పల్, అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి ) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని ఎవరు ఆపలేరని కాంగ్రెస్ పార్టీ ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మన్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రహమాత్ నగర్ డివిజన్ ఇన్చార్జి తిరుపతి రవీందర్ తెలిపారు. ఉప ఎన్నికల లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం ప్రచారం చేయడానికి గాను కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ చౌటుప్పల్ మండలానికి చెందిన తిరుపతి రవీందర్ ను రహమత్ నగర్ డివిజన్ ఇన్చార్జిగా నియమించారు. రహమత్ నగర్ డివిజన్ ఇంచార్జి గా పార్టీ శ్రేణులతో కలిసి జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తూ డివిజన్ లో అత్యధిక మేజారిటీ వచ్చే విధంగా కృషి చేస్తామని రవీందర్ తెలిపారు.



# ఘనంగా పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ,అక్టోబర్ 23,( ప్రజాజ్యోతి ):**

ప్రముఖ సినీ హీరో, పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలను గురువారం మిర్యాలగూడలోని రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాన్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ జానీ మాట్లాడుతూ తమ అభిమాన నటుడు పేరు మీద ప్రతి ఏడాది అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడంతోపాటు అనాథలకు,వృద్ధులకు తమ వంతుగా చేయూతనివ్వడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సినీ నటుడుగా అత్యంత ముందు వరసలో ఉన్న పాన్ ఇండియారెబల్ స్టార్ ప్రభాస్ సామాజిక సేవలో సైతం అదే తరహాలో ముందుండి స్పందించే నైజం ఉండడం గొప్ప విషయం అన్నారు. ఎక్కడ ఏ చిన్న ఆపద వచ్చిన ముందుగా స్పందించి ఆదుకోవడం ఆయన నుంచే నేటి యువత అనుసరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం



లో శివ,వరుణ్, వెంకటేష్, వినోద్, హనుమంతు, పిచ్చయ్య, అర్జున్, సాయి, జాఫర్ నగేష్, శ్రీకాంత్, నాగేందర్, పవన్ తదితరులు ఉన్నారు.

# బత్తిని కోటయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి



**నిడమానూరు, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):**

అకాలమరణం చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నిడమానూరు మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన బత్తిని కోటయ్య కుటుంబానికి మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు పరామర్శించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .బత్తిని కోటయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరిన లోటని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం,కొండ శ్రీనివాస్ రెడ్డి ,ముంగి శివ మారయ్య ,నర్సింగ్ కృష్ణయ్య ,బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి , నర్సింగ్ శ్రీను,బొల్లేపల్లి జానయ్య,బత్తిని పాపయ్య ,పొలగోని సైదులు,బత్తిని రామలింగయ్య, కుటుంబ సభ్యులు,తదితరులు ,పాల్గొనారు.

# ఘనంగా కేఎల్ రావు 101వ జయంతి వేడుక

**మునగాల అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలోనీ గ్రంథాలయం వద్ద కీర్తిశేషులు కోదాటి లక్ష్మి నరసింహారావు(కేఎల్) విగ్రహం వద్ద 101 వ జయంతి వేడుకలు రేపాల గ్రామ వెలుగు నాట్యమండలి మరియు కేఎల్ మెమోరియల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కేఎల్ నరసింహారావు కుటుంబ సభ్యులు కుమారుడు%-%కోడలు కోదాటి నరసింహారావు సాయిసుజిత పాల్గొని మాట్లాడుతూ గ్రామ వెలుగు నాట్యమండలి కొరకు అహర్నిశలు పని చేసిన వ్యక్తి కె.ఎల్ రావు అని, రేపాలకి ఇంత గుర్తింపు పేరు ప్రఖ్యాతులు వచ్చింది అంటే వారి వల్లనే అని,వారు రేపాల పరగనాకే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా పేరు ప్రఖ్యాతలు ఉన్నవారు అని, వారికి ఈరోజు శతజయంతి జరుపుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నాననీ అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ వెలుగు నాట్యమండలి అధ్యక్షులు మొగిలిచర్ల సత్యం, తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు, హుజూర్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దేశముఖ్ రాధా అరుణ్ కుమార్, గ్రామ వెలుగు నాట్యమండలి ప్రధాన కార్యదర్శి సారిక పెద్దరామయ్య, కెల్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు పందిరి పుల్లారెడ్డి, కళాకారులు సారిక





పెద్ద లింగయ్య, గవిని కోటయ్య, గవిని పెద్ద లక్ష్మీనరసింహం, పల్లి ఆదిరెడ్డి, కుంటి గొర్ల వెంకటేశ్వర్లు, గండు హనుమంతు, బెజవాడ సీతారాములు, బత్తుల నరసయ్య, పల్లి జానారెడ్డి, బెజవాడ కృష్ణయ్య, చిట్యాల రమేష్, రావు జానకమ్మ, బెజవాడ రమేష్ పాల్గొన్నారు.

# గ్రామస్తులకు సైబర్ మోసాలపై, దొంగతనాల పై అవగాహన సదస్సు...

**– సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్సై తేజం రెడ్డి తెలిపారు**

**గుండాల, అక్టోబర్ 23(ప్రజా జ్యోతి) :**

గుండాల మండలంలోని మరిపడిగ గ్రామంలో ఎస్సై తేజం రెడ్డి ప్రజలతో సమావేశం నిర్వహించి సైబర్ మోసాలపై, గంజాయి,దొంగతనాల పై గ్రామస్తులకు అవగాహన సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై తేజం రెడ్డి అన్నారు. గురువారం మరిపడిగ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పట్టించుకోవద్దని సూచించారు. ఫోన్ లలో ఓటీపీ, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్ డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు స్పందించకూడదన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయిన్నారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదం తెచ్చుకుంటున్నారని చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే తల్లిదండ్రుల పైన కేసు నమోదు అవుతుందని తెలిపారు మీ పిల్లలు భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల పొగాకు గుట్కా పాన్ మసాలా హుక్కా గంజాయి ధూమపానం మద్యపానం వంటి వాటికి యువత ఆకర్షిస్తున్నారని ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే డయల్ 100 కి ఫోన్ చేయాలని,స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సైదులు, నరేష్,వేంకన్న గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.




# ఆర్డీవో కు రజక కుల వృత్తిదారుల వినతి

చౌటుప్పల్, అక్టోబర్ 23 ( ప్రజా జ్యోతి ) : చౌటుప్పల్ మండలంలో ఉన్న రసాయన పరిశ్రమలలో బట్టలు శుభ్రం చేసే పనులను స్థానిక రజక కులవృత్తిదారులకే అప్పగించి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం రజక వృత్తిదారుల సంఘం మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు బాతరాజు యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు కానుగు బాలరాజు, ప్రధాన కార్యదర్శి లు బాతరాజు దశరథ, మలిగే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలమర్రి యువకుల రక్తదానం

**సూర్యాపేట రూరల్,అక్టోబర్ 05(ప్రజాజ్యోతి)**

:మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన దాసరి మల్లమ్మ,అశ్వినిలు అనారోగ్యంతో వేర్వేరు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా మెరుగైన వైద్యం కోసం ఏ పాజిటీవ్ రక్తం అవసరం కాగా కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు ఆరుగురు పిల్లలమర్రి యువకులు రక్తదానం చేశారు.గ్రామానికి చెందిన వల్లాల శ్రీకాంత్,రోహిత్ నారాయణ,పోలెబోయిన వెంకటేష్,కునుకుంట్ల మురళి,దాసరి వెంకటేష్,బోడ రాకేష్లు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.





# మహిళ హత్య కేసులో 5గురు నిందితుల అరెస్ట్

**ఆత్మకూర్ (ఎస్),అక్టోబర్ 23(ప్రజాజ్యోతి)**

:ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూరు గ్రామంలో ఈ నెల 21న జరిగిన మహిళా హత్య కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూరు గ్రామానికి చెందిన కొరివి బిక్షమమ్మ (40) గత మూడు సంవత్సరాలుగా వేరే గ్రామానికి చెందిన వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి ఉండగా ఆమె భర్త,కుటుంబ సభ్యులు ఆమెను ప్రవర్తన మార్చుకోమని పలుమార్లు హెచ్చరించారని తెలిపారు.ఆమె ప్రవర్తన వల్లే చిన్న కొడుకుకు పెళ్లి సంబంధాలు రావడం లేదని,తమ ఊరిలో పరువు పోతుందని భావించి ఆమెను చంపితే తప్ప వేరే మార్గం లేదనుకొని ఆమె భర్త కుమారులు ప్రవీణ్,భరత్ తో చర్చించి తన అన్న కొడుకు కొరివి మహేష్ అతని స్నేహితులు వంశీ,జనార్దన్ అందరు కలిసి పథకం ప్రకారం ఈ నెల 21న ఉదయం ఆ గ్రామంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీకి వచ్చిన బిక్షమమ్మ తిరిగి ఇంటికి వెళు తుండగా మార్గమధ్యంలో ముందుగా అనుకున్న పథకం ప్రకారం జనార్ధన్ బైక్ మీద వచ్చి సులగాని శ్రీరాములు ఇంటి ముందు ఆమెను అడ్డగించి,వెంటనే మహేష్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించారని తెలిపారు.మహేష్,వంశీ కారులో వచ్చి మహేష్ వద్ద



ఉన్న కత్తితో గొంతు కోసి ఛాతి మీద పొడవగా,వంశీ కూడా తన వద్ద ఉన్న కత్తితో ఆమెను ఛాతి మీద,వీపున పొడిచిన తర్వాత ముగ్గురు అక్కడ నుండి పారిపోయారని అన్నారు.బిక్షమమ్మ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు.ఈ కేసులో నిందితులను ఈ నెల 23న సూర్యాపేటలోని హైటెక్ బస్టాండ్ ముందు గల కారు అడ్డా వద్ద అరెస్టు చేసినట్టు తెలిపారు.నిందితులలో కొరివి మహేష్ పరారీలో ఉండగా, కొరివి మల్లయ్య, కొరివి ప్రవీణ్, పూసపల్లి జనార్ధన్, పోకబత్తిని వంశీ, కొరివి భరత్ ను అరెస్టు చేసి వారు వాడిన వాహనాలను, మొబైల్స్ ను సీజ్ చేసినట్టు తెలిపారు.ఈ కేసును జిల్లా ఎస్పీ కె.నరసింహా పర్యవేక్షణలో చేదించామన్నారు.సూర్యాపేట రూరల్ సీఐ జి.రాజశేఖర్,ఆత్మకూర్ (ఎస్) ఎస్సై శ్రీకాంత్,చివ్వెంల ఎస్సై మహేశ్వర్,సిబ్బందిని అభినందించారు.

# ఎమ్మెల్యే గారికి వినతి పత్రం అందించిన మాజీ ఎంపీటీసీ రాణిరాజు



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 23,(ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని రామునిగుండ్ల తండా గ్రామ పంచాయతీ మరియు కేశ్య తండా గ్రామపంచాయితీ మార్గ మధ్యలో అకాల వర్షాలకు వాగు రోడ్డు కోతకు గురై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.అదేవిదంగా ఉమ్మడి కోల్ ముంతల్ పహాడ్ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు విరిగిపోయిన స్థంబాలు, కరెంటు వైర్లు తెగిపోవడం జరిగింది.ఇట్టి సమస్యను కోల్ ముంతల్ పహాడ్ మాజీ ఎంపీటీసీ రాణి రాజు నాయక్ మరియు మాజీ సర్పంచ్ అరుణ శక్రు నాయక్ గార్లు కలసి గ్రామ పెద్దల సమక్షంలో దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ గారి దృష్టికీ తీసుకెళ్లగా వెంటనే అధికారులకు పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రవి నాయక్, జేమ్లా, కమ్లా, శంకర్, బద్దు మంగ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం ప్రారంభం

## విశేషంగా శివకేశవ పూజలు

## వ్రతాలు నోములకు ప్రత్యేకం

**తిరుమల,**

హిందువులు ఎంతో పవిత్రంగా భావించే కార్తీకమాసం అక్టోబర్ 22 బుధవారం నుంచి ప్రారంభమైంది. ఈ మాసంలో వ్రతాలు, నోములకు ప్రత్యేక ప్రాధన్యం ఉంది. కార్తీక మాసం తదుపరి వచ్చే అమావాస్య వరకు అంటే నవంబర్ 20 వరకు కొనసాగుతుంది. శివకేశవులకు అత్యంత ప్రీతి పాత్రంగా ఈ మాసాన్ని చెబుతారు. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పండుగులకు కూడా విశేష స్థానం ఉంది. కార్తీకమాసంలో సూర్యోదయానికి ముందే నదీస్నానం చేసి శివకేశవ పూజలు చేస్తారు. ఈ మాసంలో శివుడికి దీపారాధన చేసి పూజలు చేసిన వారికి విశేషమైన పుణ్యం లభిస్తుందిని.. తద్వారా ఈతి బాధలు తొలగిపోతాయని విశ్వాసం. అందుకే చాలా మంది శివ భక్తులు సాయంత్రం వేళ గుడిలో దీపారాధన చేస్తారు. ఇలా చేయడం వల్ల జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. కార్తీకమాసంలో పండుగల వివరాలు ఇలా ఉన్నాయి. అక్టోబర్25 శుక్రవారం నాగుల చవితితో పాటు ..మాసిక వినాయక చతుర్థి వ్రతం ఆచరిస్తారు. మరుసటి రోజును లాభ పంచమిగా ఆచరిస్తారు. ఇకపోతే అక్టోబర్27 న తొలి కార్తీక సోమవార , స్కంద షష్ఠి, ఛత్ పూజ నిర్వహిస్తారు. 29న బుధ అష్టమి వ్రతం, 30న గోపాష్టమి, మాసిక్ దుర్గా అష్టమిగా భావిస్తారు.31న అక్షయ నవమి, జగద్దాత్రి పూజ చేపడతారు. నవంబర్ 1శనివారం ప్రబోధిని ఏకాదశి, కంస వధ, భీష్మ పంచకంగా ఆచరిస్తారు.నవంబర్ 2 ఆదివారం తులసీ వివాహం, వైష్ణవ దేవుత్థాన ఏకాదశి, యోగేశ్వర ద్వాదశిగాను 3న కార్తీక సోమ ప్రదోష వ్రతం, వైకుంఠ ,విశ్వేశ్వర వ్రతం,చతుర్దశి పూజలు నిర్వహిస్తారు. నవంబర్4న మణికర్ణిక స్నానం, నవంబర్5 కార్తీక పూర్ణిమ,దేవ్ దీపావళి, భీష్మపంచకం ముగింపు, గురునానక్ జయంతి,పుష్కర స్నానం ఆచరిస్తారు. నవంబర్ 8 : సంకష్టహర చతుర్థి, సౌభాగ్య సుందరి తీజ్? నవంబర్ 10: కార్తీక సోమవారం కానుంది. 17న కార్తీక సోమవారం ప్రదోష వ్రతం చేపడతారు. నవంబర్ 20తో కార్తీక మాసం ముగుస్తుంది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సివిల్ సప్లయ్ అధికారి

**వలిగొండ అక్టోబర్ 23(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో వలిగొండ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు



కేంద్రాన్నిగురువారం సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ సందర్శించారు.ఈ సందర్భముగా ఆయన ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించి ధాన్యం బస్తాలు లోడు చేసే సమయంలో రైతుకోడ్ నంబర్ వేయాలని, ధాన్యం రైస్ మిల్లులకు ఎగుమతులు చేసే సమయంలో మిల్లు యజమానులు పేచీలు చేయకుండా నాణ్యత ప్రమాణాలు పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం తుకాలు వేసేటప్పుడు చూసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు మధ్యదలారీలకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.ఆయనతో పాటు స్థానిక పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనాధగా మారిన బాలికకు కలెక్టర్ చేయూత

**చిన్నారి నిత్యకు 5 లక్షల చెక్కు పంపిణీ చేసిన**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

మిర్యాలగూడ, అక్టోబర్ 23,( ప్రజాజ్యోతి ): పసితనంలోనే తల్లిని కోల్పోయి, ఊహ తెలిసే సమయానికి తండ్రిని సోదరున్ని ఒకేసారి కోల్పోయి విధి వంచితగా అనాధగా మారిన పున్నా నిత్య ను అక్కున చేర్చుకొని అండగా నిలిచారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. ప్రభుత్వం తరఫున ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా వేములపల్లి మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువలో గ్రామస్తులతో కలిసి నిమజ్జనానికి వచ్చిన తండ్రి కొడుకులు పున్న సాంబయ్య, శివమణిలు ప్రమాదవశాత్తు కాలువలో జారిపడి మృతి చెందారు. దీంతో పదేళ్ల చిన్నారి నిత్య చిన్నతనంలోనే తల్లిని కూడా కోల్పోయి అనాధగా మిగిలింది. కాగా గురువారం వేములపల్లి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐదు లక్షల రూపాయల చెక్కును చిన్నారికి అందజేశారు. ఎవరూ లేరని దిగులు చెందవద్దని, అండగా తామున్నామని, అందుబాటులో తనకంటే మంచి అధికారి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఉన్నాడని భరోసా ఇచ్చారు. మంచిగా చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని చిన్నారిని కోరారు. బాలిక బాగోగులు శ్రద్ధగా చూసుకోవాలంటూ బంధువులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, వేములపల్లి, మాడుగులపల్లి తహాసిల్దార్లు హేమలత, సరోజ పావని, డిప్యూటీ తాహాసిల్దార్ జి కోటేశ్వరి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

### జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం

### పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచన

నల్లగొండ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి )

జిల్లాలో నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయం పోలీసు అధికారులతో నిర్వహించిన నెల వారి నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలు, కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న




చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను జిల్లా ఎస్పీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసిటీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.
నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉంటూ,సమర్థ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పంతో పోలీస్ శాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సి/ఎస్టీ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ్ సీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు.జిల్లాలో దొంగతనాలు నివారణకు రాత్రి,పగలు పెట్రోలింగ్ నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు.రౌడీ షీట్స్, సస్పెక్ట్, పాత నేరస్తుల పై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. సైబర్ నేరాల ఆన్ లైన్ బెట్టింగ్, లోన్ యాప్ ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు అక్రమ గంజాయి,జూదం,పీడీఎస్ బియ్యం,అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పి, శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, డిసిఆర్బి, డిఎస్పీ రవి, సీఐలు, యస్.ఐ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రక్త దాన కార్యక్రమానికి యువత,జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలి

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

### జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌజ్ కార్యక్రమం

నల్లగొండ , అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి )





ఈ నెల అక్టోబర్ 21 నుంచి 31 వరకు నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా గురువారం అమరవీరుల త్యాగాలను, స్మరిస్తూ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ సిబ్బంది నిర్వహించే విధులు,విధి నిర్వహణలో సంఘవిద్రోహక శక్తులు ఎదురైనప్పుడు ఉపయోగించే ఆయుధాలు, విఐపిల పర్యటన సమయంలో వారి భద్రతా రిత్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బాంబ్ డిటెక్టర్ పరికరాలు, పోలీస్ డాగ్స్ వాటి పనితీరును, నేరాలు,దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను కనిపెట్టే విషయంలో కావలిసిన క్లూస్ ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, మహిళ భద్రత పైన షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన టెస్టింగ్ కిట్ లతో తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు,సిబ్బంది విద్యార్థిని,విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా ప్రతి రోజు ఎక్కడో ఒక చోట సైబర్ నేరాల జరుగుతున్నాయని, వాటి వలలో పడకుండా అనవసరమైన యాప్ లను డౌన్లోడ్ చేసుకోవద్దని మరియు ఎవ్వరికీ కూడా ఓ.టి.పిలు చెప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల సేవించడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు భవిష్యత్తులో జరిగే పరిణామాల పై వివరించారు. సోషల్ మీడియా ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ లలో అవసరమైన వీడియోలు చూస్తూ సమయాన్ని వృధా చేసుకోకుండా, చదువుల మీద శ్రద్ధచూపి అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు. అలాగే రేపు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న రక్తదాన కార్యక్రమానికి జిల్లా ప్రజలు, యువత, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాల వారు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఏ.ఆర్ డి.యస్.పి శ్రీనివాస్, సిఐలు రాఘవరావు, రాము, మహా లక్ష్మయ్య, కరుణాకర్,రాజశేఖర్ రెడ్డి,ఆర్.ఐ లు,సంతోష్,శ్రీన ు,సూరప్ప నాయుడు,ఆర్.యస్.ఐ లు కళ్యాణ్ రాజ్, రాజీవ్, సాయిరాం, సంతోష్, అశోక్,శ్రావణి,మమత,సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబుకు సంబంధమే లేదు

## ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

అమరావతి,

హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏపీ సీఎం చంద్రబాబు కాదని, అది ఆయన భ్రమేనని ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లపాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ శంకుస్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలిపై విరుచుకుపడ్డారు. 2003-04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. కానీ చంద్రబాబు నిజాలను ఎప్పుడు అంగీకరించరని తెలిపారు. ఏపీ ఉద్యోగులకు బాబు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలయ్యాక, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ, ఐఆర్ గురించి, అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు జీపీఎస్ లేదు. ఓపీఎస్ లేదని, ఉద్యోగులను మోసం చేసి వికృత ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఉద్యోగులకు 11 డీఏలు ఇచ్చిన ఘనత తమదేనని అన్నారు.

# శ్రీవారికి దర్శనానికి 18 గంటలు

తిరుమల

భక్తగ్రేసరుడు వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 21 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 73,853 మంది భక్తులు దర్శించుకోగా 22,551 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 3.47 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.